19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 09 మార్చి 2025 పేజీలు : 8

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

- పరిమితి లోపు ప్రయాణికులను ఎక్కించుకోవాలి
- ప్రయాణికుల సురక్షిత ప్రయాణం,భద్రత కోసం మై ఆటో ఇస్ సేఫ్
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- కోరుట్ల పట్టణంలో 350 ఆటోలకి క్యూఆర్ కోడ్ తో అనుసంధానం




**చురకలు ప్రతినిధి, కోరుట్ల, మార్చి 8 :** ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, పరిమితి లోపు ప్రయాణికులను ఎక్కించుకోవాలని ప్రయాణికుల సురక్షిత ప్రయాణం,భద్రత కోసం మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమాన్ని రూపొందించామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలు, వృద్ధులు, 2లో

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి..
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్.
- రూ. 5కోట్లటో నిర్మించనున్న మహిళా శక్తి భవన నిర్మాణానికి భూమి పూజ

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 8 :** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, రాబోయే ఐదేళ్లలో కోటి మందిని కోటీశ్వరులుగా తయారు చేసేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని ఎస్సారెస్పీ ప్రాంతంలోని ప్రభుత్వ స్థలంలో 5 కోట్లతో చేపట్టనున్న మహిళా శక్తి భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తున్నదని, ఇందుకోసమే మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్నదని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రత్యేక కార్యాచరణతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. జగిత్యాల జిల్లాలో 90 శాతం రుణమాఫీ జరిగిందని, రెండు లక్షల వరకు ఉన్న రైతులకు రుణమాఫీ జరిగిందని తెలిపారు. మిగతా వారికి కూడా త్వరలోనే రుణమాఫీ జరుగుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. రుణమాఫీ జరగని వారికి అధికారులు త్వరలోనే రుణమాఫీ చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని వీటిని ఓర్వలేకనే బిఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే కాలంలోనూ రాష్ట్రంలో పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని లక్ష్మణ్ కుమార్ తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో మహిళా సంఘాల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని స్వయం సహాయక బృందాల సాధికారతకు కల్పించడానికి వారి జీవనోపాధి బలోపేతం చేయడానికి మహిళ శక్తి కార్యక్రమం అమలు



చేస్తుందన్నారు. వచ్చే ఐదేళ్ల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చే ఐదేళ్లలో లక్ష కోట్ల బ్యాంకు రుణాలను వడ్డీ లేకుండా అనుసంధానం చేసి వివిధ రకాల మైక్రో ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేస్తూ ఎస్ హెచ్ జి మహిళలకు సాధికారత కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. జిల్లాలో మొత్తం స్వ శక్తి సంఘాలు 15150 ఉన్నాయని,. మొత్తం గ్రామ సమాఖ్య సంఘాలు 565 మండల సమైక్య సంఘాలు 18 , జిల్లా సమైక్య జగిత్యాల సమైక్య ఒకటి ఉందని తెలిపారు. జిల్లాలో ( 0)వడ్డీ కింద స్వశక్తి మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా ఒక్కో సంఘానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, 7071 సంఘాలకు 722.00 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు. మిల్క్ ఎనిమల్స్ గ్రౌండింగ్ యూనిట్లో ద్వారా మొత్తం 89 యూనిట్లకు 82,77 లక్షల రుణం ప్రభుత్వం మంజూరు చేస్తుందని, పౌల్ట్రీ యూనిట్ మొత్తం యూనిట్లో 16,83 రుణం 2. 93 లక్షలు మంజూరు చేసిందని పేర్కొన్నారు. పౌల్ట్రీ మదర్ యూనిట్ ద్వారా 18 యూనిట్లు 78 లక్షలు. మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్ ద్వారా ఒక్క యూనిట్కు పది లక్షలు ప్రభుత్వం ద్వారా మంజూరు చేస్తుందన్నారు. 68 సబ్ సబ్ స్టేషన్ల పరిధిలో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తున్నామని వీటి నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాలు చూడాల్సి ఉంటుందని తెలిపారు. రాబోయే కాలంలో మరింత సమర్థవంతంగా సేవలందిస్తే మరిన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలో 15 మహిళా సంఘాలకు 15 బస్సులు అందిస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక శక్తికి ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం బస్సులు లీజు ఇస్తుందని దీని ద్వారా 2లో

## మహిళలే కుటుంబాలకు ఆలంభన

- జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 8 :** మహిళలే కుటుంబాలకు అలంభన అని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత హాజరయ్యారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ మహిళలే కుటుంబాలకు ఆలంభన అని, సామాజిక, ఆర్థిక మరియు అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని, గతములో మహిళలకు అనేక అసమానతలూ ఎదుర్కోన్న స్థాయి నుండి హక్కులు సాధించుకున్నము అని ఆ హక్కులను సరైన విధంగా ఉపయోగించుకోవాలని, నూతనముగా



గ్రూప్స్ ద్వారా వార్డు అధికారులుగా ఉద్యోగులు సాధించిన మహిళలను అభినందించారు.ప్రతి మహిళా ఆలోచనలకే పరిమితము కాకుండా ఆచరణలలోకి రావాలని, మహిళలు ఉద్యోగ సాధన ధ్యేయంగా కాకుండా మహిళాభివృద్ధి దిశగా ముందుకెళ్లాలని దిశ నిర్దేశం చేశారు. రాణి రుద్రమ దేవి, కవయిత్రి ముల్ల, సావిత్రి భాయి పులే లను అధర్శముగా తీసుకొని మహిళలు ముందుకెళ్లాలని, ఎ పనికి కూడా లింగ భేదం ఉండదని, మహిళలు కూడా ప్రతి ఒక్కటి చేయగలుగుతారని నమ్మకంతో పట్టుదలతో ముందుకెళ్లాలని తెలిపారు. కుటుంటు సామాజిక, ఆర్థిక అన్ని వ్యవహారములలో మహిళలే ఆలంభన అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, టీ.యం.సి రజిత, హెల్త్ అసిస్టెంట్ లత, జే. ఏ. ఓ గణేష్, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో మహిళ దినోత్సవ వేడుకలు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 8 :** మహిళలు అభివృద్ధికి పునాది అని మరియు కుటుంబ సంక్షేమానికి నిర్వచనమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి గారు స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో విద్యా సంస్థల వారి ఆధ్వర్యంలో స్ఫూర్తిదాయకంగా నిర్వహించినటు వంటి అల్ఫోర్స్ అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు కుటుంబ పాలనతో పాటు పలు కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించి సమాజంలో ఉన్నత స్థితిలో కొనసాగుతున్నారని తెలుపుతూ కుటుంబ వ్యవహారాలకు ఎటువంటి విఘాతం కల్గించకుండా సుఖవంతమైన జీవితాన్ని కల్పించేటువంటి శక్తి



మహిళలు కలిగి ఉంటారని కొనియాడుతూ ప్రతి మగవారి విజయంలో స్త్రీ పాత్ర విశిష్టమైనదని చెప్పారు. మహిళలు లేని లోకాన్ని ఊహించలేమని మరియు వారి లోటును ఎవరు కూడా పూడ్చలేరని తెలుపుతూ లోకానికి భీజం వేసేటు వంటి వారు మహిళలు అని తెలియ జేశారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు వారి వారి కార్యకలాపాల లో నిమగ్నమైనప్పటికి మహిళలు వారి ప్రేమ-ఆప్యాయతలను ఎటువంటి భేద-భావాలు లేకుండా చూపెడుతారని దీని ద్వారా వారియొక్క వ్యక్తిత్వాన్ని తెలుసుకోవచ్చని చెప్పారు. నేడు పురుషులకు సమానంగా మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడమే కాకుండా పైచేయి సాధిస్తున్నారని కొనియాడారు.మహిళలు కేవలం వంటగదికే పరిమితం కాకుండా నేడు సమాజంలో ఉన్నత లక్ష్యాలను చేదిస్తూ అత్యుత్తమంగా సమాజంలో విజయాలకు పర్యాయపదంగా మారుతున్నారని చెప్పారు. 2లో

# పసుపు రైతుల మహా ధర్నా విజయవంతం చేయ్యాలి

**-జిల్లా రైతు ఐక్య వేదిక అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (08) :** పసుపు రైతుల మహా ధర్నా విజయవంతం చేయ్యాలని జగిత్యాల జిల్లా రైతు ఐక్య వేదిక అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని ఇందిరమ్మ చౌక్ వద్ద రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతు ఫిబ్రవరి 11 మంగళవారం రోజు పసుపు పంటకు మద్దతు ధర ఇవ్వాలని మెట్ పల్లి మార్కెట్ యార్డ్ నుండి కొత్త బస్టాండ్ వరకు జరిగే పసుపు రైతుల మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,అలాగే పసుపు పంటకి మద్దతు ధర రుపాయలు 15వేలు కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు మహాధర్నకు రైతులు,పలు పార్టీల శ్రేణులు పార్టీలకు అతీతంగా రైతులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలి విజయవతం చేసి తమ సమస్యల పరిషారంకోసం సంఘటితంగా ఎకమవ్వలని సుచించారు. ఈకార్యక్రమంలో జిల్లా రైతు ఐక్య వేదిక గౌరవ అధ్యక్షులు పన్నల తిరుపతి రెడ్డి,కోరుట్ల తెజెసా ఇంచార్జి కంతి మెహన్ రెడ్డి,సహకారసంఘ చైర్మన్ బద్దం గోఫి, మాజీ కోప్షన్ సభ్యులు ఎలేటి చిన్నరెడ్డి, బద్దం రాజరెడ్డి,తిగల శ్రీధర్ రెడ్డి,అలిశెట్టి మెహన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత




**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మార్చి 8 :** ఈరోజు సాయంత్రం మెట్పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ తన సిబ్బందితో యుక్తంగా వేంపేట ఎస్ ఆర్ గార్డెన్స్ ముందు వాహనాలు తనిఖీ చేయుచుండగా ఇద్దరు వ్యక్తులు ఒక మోటారు సైకిల్ పై రాగా వారిని ఆపి తనిఖీ చేయాల వారి వద్ద గంజాయి లభించగా వారిని విచారించగా వారు ఒకరు తన పేరు సునావత్ సాయి నాయక్ 30 సంవత్సరములు గ్రామము ఎర్రపూర్ తండా ఇబ్రహీంపట్నం మండలం అని మరియు రెండవ వ్యక్తి అజ్మీర శ్రీనివాసు నాయక్ 20 సంవత్సరములు సత్తెనపల్లి గ్రామం నిర్మల్ జిల్లా అని వారిద్దరు కలిసి నిర్మల్ జిల్లాలోని కొమ్ము గూడెం వద్ద చౌహాన్ రమేష్ నాయక్ వద్ద 3000 రూపాయలు పెట్టి గంజాయి కొనుక్కొని మెట్టుపల్లిలో వాటిని చిన్నచిన్న ప్యాకెట్లు గా తయారు చేసి ఎక్కువ ధరకు అమ్ముదామనుకొని వచ్చుచుండగా మీరు పట్టుకున్నారని తెలుపగా వెంటనే వారిని అదుపులోనికి తీసుకొని గంజాయిని బైకును మరియు వారి వద్ద ఉన్న సెల్ ఫోన్ను ఈ సాక్షి ద్వారా వీడియోగ్రఫీ తీసి పంచుల సమక్షంలో స్వాధీన పరుచుకొని పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేయగా సిఐ నిరంజన్ రెడ్డి మెట్ పల్లి వారిని తదుపరి చర్య నిమిత్తము రిమాండ్కు తరలించబడును పరారీలో ఉన్న చౌహాన్ రమేష్ను త్వరలోనే పట్టుకొని తగు చర్య తీసుకుంటామని సిఐ నిరంజన్‌రెడ్డి తెలిపినారు ఏ నిరంజన్ రెడ్డి సిఐ ఆఫ్ పోలీస్ మెట్పల్లి.

# మహిళల ఆరోగ్య సంరక్షణనే దేశ సంరక్షణ




**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 8 :** మహిళలు ఆరోగ్యవంత జీవనాన్ని కొనసాగించే విధంగా సంరక్షించబడినప్పుడే దేశం సురక్షితంగా సంరక్షించబడుతుందని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సి.పద్మిని కుమార్ పేర్కొన్నారు.శనివారం స్థానిక ఐఎంఎ హాల్ లో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎంఏ జగిత్యాల మరియు జగిత్యాల గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ పద్మిని మాట్లాడుతూ దేశంలో క్యాన్సర్ మరణాలు రోజురోజుకు పెరుగుతున్న సందర్భంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు క్యాన్సర్ ముక్త్ భారత్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సర్వైకల్ క్యాన్సర్ వ్యాధి నివారణకు వ్యాక్సిన్ తీసుకోవాలని, దాని ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యపడుతుందని పేర్కొన్నారు.9 సంవత్సరాలు నిండిన నుండి 45 సంవత్సరాలు వచ్చేవరకు ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చునని తెలిపారు.అనంతరం ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ మాట్లాడుతూ జగిత్యాల ఐఎంఏ హాల్ లో ప్రతినెల రెండవ శనివారం రోజున సర్వైకల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ ను అందించే విధంగా చర్యలు చేపట్టామని జగిత్యాల ప్రజలు దాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ గూడూరి శ్రీలత మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ నివారణకు అందించే వ్యాక్సిన్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కోరారు ఈరోజు నిర్వహించిన శిబిరంలో 28 మంది బాలికలు మరియు మహిళలు వ్యాక్సినేషన్ పొంది ఉన్నారని తెలియజేశారు. కార్యక్రమంలో ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, వైద్య నిపుణురాలు డాక్టర్ గూడూరి శ్రీలత, డాక్టర్ వోద్నాల రజిత, డాక్టర్ నాగరత్న, డాక్టర్ మోర రోజా, డాక్టర్ సుదక్షణ దేవి, డాక్టర్ స్వరూప, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి పీటలు ఎక్కాల్సిన వరుడు...అనంత లోకానికి...

**-నవవరుడు ఉరి వేసుకుని ఆత్మహత్య**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 8 :** పెళ్లి పీటలు ఎక్కాల్సిన వరుడు తీరని అనంతలోకానికి వెళ్లడంతో మెట్ పల్లీ మండలంలోని రామచంద్రంపెట్ గ్రామాల్లో వరుడు కుటుంబంలో గ్రామస్తులో ఒక్కసారిగా విషాదఛాయలు అలముకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెల్లుల అనుబంధ గ్రామమైన రామచంద్రంపెట్ గ్రామానికి చెందిన లక్కంపెల్లి కిరణ్(37) శనివారం తెల్లారుజామున ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు కిరణ్ గత రెండు సంవత్సరాల నుంచి ప్రవేట్ పాఠశాలలో పనిచేయగా తెల్లవారితే పెళ్లి పీటలు ఎక్కే నవవరుడు కిరణ్ ఆరోగ్య సమస్యలు ఉన్నాయని పెళ్లి తరువాత ఆరోగ్య సమస్యలు వస్తే గొడవలు జరుగుతాయని మానసికంగా కృంగిపోయి ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబీకులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతుడి తల్లి లక్ష్మి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. మృతుడి శవాన్ని పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మార్చి 8 :** ఈరోజు మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ ఆదేశాలతో మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది మేనేజర్ వెంకటలక్ష్మి మున్సిపల్ మహిళా ఉద్యోగులకు మరియు పారిశుద్ధ్య మహిళ కార్మికులకు శాల్వలతో సన్మానించి మెమొంట్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఆర్ఐ అక్షయ్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, సీనియర్ అసిస్టెంట్ రాజేందర్,సంతోష్, జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్ , మధులత ,దిలీప్, రవీందర్, ముజీబ్, నాయక్ ,మున్సిపల్ స్టాఫ్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (08) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దూదిగామ గంగాధర్ మాతృమూర్తి శనివారం మృతిచెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మండలంలోని కోమటి కొండాపూర్ లో మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఇక్కడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, వైస్ చైర్మన్ ఎలాల్ల వెంకటరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్ జలేష్ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించిన నిందితులను అరెస్టు చేయాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, మార్చి 8 :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూరు గ్రామంలో మూడు రోజుల క్రితం రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన నిందితుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసి ,అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లాలోని కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండలు వేసి అవమానించిన నిందితులను ఇంతవరకు అరెస్టు చేయకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా నిందితులను గుర్తించి వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షిస్తే ఇలాంటి సంఘటనలు జరగవని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్ బద్ది మురళి, భూపెల్లి నగేష్, సిరికొండ రాములు, పొట్ట లక్ష్మణ్, బలిజ సంతోష్ కుమార్ ,సామల వేణుగోపాల్ తదితరులున్నారు.

# ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ స్కీం వర్తింపజేసేందుకు కృషి చేస్తా

**-టీచర్స్ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 8 :** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టనున్న హెల్త్ స్కీమును ప్రైవేటు ఉపాధ్యాయులకు వర్తింప చేసే విధంగా కృషి చేస్తానని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శనివారం శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలిచిన మొదటిసారి జగిత్యాలకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని విద్యానగర్ రామాలయం లో, ఉపాధ్యాయులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించగా పూజారులు గోత్రనామాధులతో అర్చన చేసి ఆశీర్వధించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ పీఆర్టియు టిఎస్ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో కలిసి పని చేస్తుందన్నారు. డాక్టర్ అంబేద్కర్ శాసనమండలిలో ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వడం ఉపాధ్యాయుల అదృష్టమని పేర్కొన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ స్కీమ్ రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని శ్రీపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డిని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఘనంగా సన్మానించారు. మహిళా ఉపాధ్యాయులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసి మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు వుజగిరి జమున, శశికళ, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు పూర్తి భద్రత కల్పించేలా చట్టాలను మార్చాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 8 :** మహిళలకు పూర్తి భద్రత కల్పించేలా చట్టాలను మార్చాలని, మగవారితో సమానంగా ప్రతి అవకాశం మహిళకు దక్కేలా చూడాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ను కోరారు. శనివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రావణి సాంస్కృతిక సంస్థ సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా విశిష్ట న్యాయవాదులు పి.లావణ్య, డి.రమ్యకృష్ణలను, మహిళా సంఘాల నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ,బైరి రాధలను,సోషల్ వర్కర్ జే.సుమలతను,అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, శారద,నాగమణి,రెవెన్యూ ఉద్యోగిని రాణి తోపాటు 26 మంది వివిధ రంగాలకు చెందిన విశిష్ట మహిళలను మహిళా రత్న పురస్కారాల్తో హరి ఆశోక్ కుమార్,రిటైర్డ్ తహశీల్దార్ పి.హన్మంత్ రెడ్డి,వ్యవసాయ అధికారి డి.విఠల్ చేతుల మీదుగా ఘనంగా సన్మానిం చారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ 2025 ఏడాది ఆక్సీలరేట్ ఆక్షన్ అనే ఓ కొత్త థీమ్ తో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. న్యాయ వాదులు లావణ్య,రమ్యకృష్ణ లు వివిధ మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,శ్రావణి సంస్థ అధ్యక్షుడు దిండిగాల విఠల్, బీ.సీ.మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ,సీనియర్ సిటీజేన్స్ జగిత్యాల మండల అధ్యక్షురాలు బైరి రాధ,న్యాయవాదులు పి.లావణ్య,దారం రమ్యకృష్ణ, నక్క ఇంద్రయ్య, యాకూబ్ హుస్సేన్, రెవెన్యూ,మహిళా శిశు సంక్షేమ ,పెన్షనర్స్ ,సీనియర్ సిటీజేన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారికతోనే సమాజ అభివృద్ధి

**-పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభిందనీయం**

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 8 :** మహిళ సాధికారికతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించి,విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీస్ సిబ్బందిని ఎస్పీ ఘనంగా సన్మానించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సంధర్బంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగల రన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని, దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, జిల్లా పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస మరియు వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులం దరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పీ తెలిపారు. అదనపు ఎస్పి బీమ్ రావు, డిఎస్పిలు రఘు చంధర్, రాములు, మహిళా ఎస్ఐలు గీత, సుప్రియ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, జిల్లా పరిధిలోని వివిధ విభాగాల మహిళ కానిస్టేబుల్లు,హెూం గార్డ్స్ పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 8 :** అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెట్ పల్లీ మండలంలోని ఆత్మనగర్, వెంపేట్, ఆత్మకూర్,బండలింగపూర్ ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ ఆవరణలో మహిళ దినోత్సవ కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామాల్లో పలు విధులు నిర్వర్తిస్తున్న మహిళ ఉద్యోగులకు,గ్రామ పంచాయతీ సిబ్బందికి మర్యాద పూర్వకంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమములో కార్యదర్శిలు నిజాముద్దీన్,శేఖర్ ,మహేష్, భూమేశ్వర్,నాయకులు చిలివేరి విజయ్,బండ రాజేందర్,అల్లూరి మహేందర్ రెడ్డి, మారంపల్లి శ్రీనివాస్,ప్రవీణ్,చౌట్పల్లీ అంజయ్య,నేరెళ్ళ శ్రీధర్,తిరుపతి,మరియు గ్రామ మహిళలు, ఆశవర్కర్లు,అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 8 :** మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా యార్డులో పని చేసే చాటా మహిళ కార్మికులను మార్కెట్ కమిటి అధ్యక్షులు కూన గోవర్ధన్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. పాలకవర్గ సభ్యులు అందె భావితా రాణి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గోరుమంతుల ప్రవీణ్, సంగు గంగాధర్, మహిళా కార్మికులు, కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను అభినందించిన డీఈవో



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 8 :** జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ మన చుట్టూ ఉన్న ప్రపంచంలో సైన్స్ అనే అంశంపై నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ కు జగిత్యాల జిల్లా నుండి ముగ్గురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. బీర్ పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, రాయికల్ మండలం కుమ్మరి పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్, గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ ఉర్దూ మీడియం పాఠశాల ఉపాధ్యాయులు మహమ్మద్ మొఖీమోద్దీన్ లు ఎస్సీఈఆర్ టీ హైదరాబాద్ లో అందించిన ప్రశంసాపత్రాలు ప్రదర్శించగా, వారిని శనివారం జిల్లా విద్యాశాఖాధికారి రాము ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, పీ ఆర్ టీ యూ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి మరియు మల్లాపూర్ ఎంఈవో దామోదర్ రెడ్డి, వెల్గొండ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, తుంగూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పీ ఆర్ టీ యూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుగుణాకర్,పీఆర్ టీ యూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బొమ్మకంటి శ్రీనివాస్, బీర్ పూర్ మండల పీ ఆర్ టీ యూ అధ్యక్షులు సంగ కుమార్ పాల్గొన్నారు.

# రామగిరిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 8 :** రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు స్థానిక శ్రీపాద భవన్ ఐ ఎన్ టి సి ఆఫీస్ లోనిర్వహించడం జరిగింది. రామగిరి మండలంలోని మహిళా సోదరీమణులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళా సోదరీమణులకు అనంతరం శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేసిపూల బొకేతో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో రామగిరిమండల మహిళా అధ్యక్షురాలు రాధారెడ్డి, ఎక్స్ ఎంపీపీ కోరుకొప్పుల నీరజ తులసిరామ్ గౌడ్, తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రామగిరి నాగరాజులావణ్య, మండల మహిళా నాయకురాలు జాగిరి రజిత, కెక్కర్ల స్వరూప, ఆరేల్లి విజయ, మొగిలి రేణుక, సదాలక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించినాయకులు మాట్లాడుతూ నాయకులు బర్ల శ్రీనివాస్, ఆరెల్లి కొమురయ్య, ముత్యాల శ్రీనివాస్ తీగల సమ్మయ్య, దాసరి శివ, మోత్కూరి అవినాష్,ఎరుకల బాబురావు, కండెపోషం, రామగిరి నాగరాజు, పీవీ గౌడ్, సిద్ధం రామనారాయణ ,బంకు మల్లేష్ ,సాదాచక్రి, బత్తుల శంకర్,గౌరెడ్డి తదితరులు మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ మూర్తులని వారిని గౌరవించడం అందరి బాధ్యత అని స్త్రీ లేకపోతే జననం లేదు స్త్రీ లేకపోతే గమనం లేదు స్త్రీ లేకపోతే జీవం లేదు స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు కంటికి కాపలాగా కాపాడే స్త్రీ మూర్తికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో స్త్రీలకు గౌరవం కల్పిస్తుందని దానికి నిదర్శనం క్యాబినెట్లో మహిళా మంత్రులు కేటాయించడమే అలాగే కార్పొరేషన్ చైర్మన్ రేసుల్లో మహిళలకు కేటాయించడం దానికినిదర్శనమని పేర్కొన్నారు. మహిళలకు ఉపయోగపడే ఆరు గ్యారెంటీలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్ సౌకర్యం కల్పించడం అలాగే మహిళల కోసం ఉచిత 200 యూనిట్లు విద్యుత్తును కేటాయించడం అలాగే 500 రూపాయలకే గ్యాస్ ఇప్పించడం మహిళలను కోటీశ్వరులను చేయడంలో భాగంగా డ్వాక్రా గ్రూపుల ద్వారా ఎంతోమంది గ్రూప్ మహిళలను పెట్రోల్ బంకులు కేటాయిస్తూ ఆర్టీసీ బస్సులను కొన్ని నడిపేయడానికి స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ మహిళలకు పెద్దపీట వేస్తుందని మహిళలను గౌరవించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# బిజేపి,బిఆర్ఎస్ ఒక్కటైనా నైతికంగా కాంగ్రెస్‌దే విజయం

**-ఓటర్లకు అవగాహన కల్పించి ఉంటే కాంగ్రెస్ 5 వేల మెజారిటీతో గెలిచేది**

**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 8 :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజేపి,బిఆర్ఎస్ ఒక్కటైనా నైతికంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించాడని ఓటర్లకు అవగాహన కల్పించి ఉంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 5 వేల పైన మెజారిటీ తో గెలిచే వాడని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యత ఓట్ల గురించి చిన్న చిన్న తప్పుల వల్ల ఓటు చెల్లకుండా పోతుందని తెలియక పోవడం వల్ల 28 వేల ఓట్లు వృధా అయ్యాయని అందులో సగానికి పైగా కాంగ్రెస్ అభ్యర్థి కి చెందినవే ఉన్నాయని నరేందర్ రెడ్డి అన్నారు. మెజారిటీ ఓటర్ల తీర్పు కాంగ్రెస్ అభ్యర్థి వైపు ఉన్నా సాంకేతికంగా ఓటమి పాలు కావడం జరిగిందని దీనికి బిజేపి నాయకులు విర్ర వీగడం విడ్డూరంగా ఉందని నరేందర్ రెడ్డి విమర్శించారు. ఓటర్లు ఈవీఎం లకు అలవాటు పడ్డారని ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేరుకు ఎదురుగా కొంతమంది 01 అని ఓటర్ లిస్టులో 2 వ స్థానంలో ఉండడం వల్ల 02 అని రైట్ గుర్తు పెట్టి ఇలా దాదాపు 15 వేలకు పైచిలుకు ఓట్లు చెల్లని ఓట్లు వేశారని వీరందరూ కూడా కాంగ్రెస్ పార్టీ కి మద్దతు గానే వేశారని నరేందర్ రెడ్డి గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీలో సమన్వయం గురించి సునీల్ రావు మాట్లాడడమేంటని కొత్తగా బిజెపిలో చేరిన సునీల్ రావు మొదలు బిజేపీ లో ఉన్న అసమ్మతి వాదుల గురించి తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. సిఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి సునీల్ రావుది కాదని రొటీన్ పర్యటనలో భాగంగా ప్రజలకు కులగణన గురించి,ఎస్సి వర్గీకరణ గురించి పలు అభివృద్ధి కార్యక్రమాల పై ప్రజలకు వివరించడానికి ముఖ్యమంత్రి పర్యటన చేశారని అదే సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నందున వాటి గురించి మాట్లాడారు అంతేగాని ప్రత్యేకించి ఎమ్మెల్సీ ఎన్నిక గురించి ముఖ్యమంత్రి పర్యటన చేయలేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవీందర్ సింగ్ బిఆర్ఎస్ కండువా కప్పుకొని నామినేషన్ దాఖలు చేశాడని ఆయనకు బిఆర్ఎస్ మద్దతు ఇవ్వకుండా చీకటి ఒప్పందం ప్రకారం బిజేపీ కి బిఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని నరేందర్ రెడ్డి ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశం లో కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,అర్ష మల్లేశం,నగేష్ ముదిరాజ్ జీడి రమేష్,దండి రవీందర్,దన్న సింగ్, మామిడి సత్యనారాయణ రెడ్డి,కుర్ర పోచయ్య,చాంద్ పాషా,మహమ్మద్ భారీ, బషీర్,వాడి వెంకట్ రెడ్డి,ఆంజనేయులు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ హాస్పిటల్‌లో యువకుని మృతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 08 :** రెక్కాడితేగానే డొక్కాడని నిరుపేద కుటుంబం వారిది ఆ యువకుడు ఇంట్లో సిలిండర్ మీద వంట చేస్తూ కళ్ళు తిరిగి ప్రమాదవశాత్తు గ్యాస్‌స్టవ్ మీద పడిపోవడంతో మంటలు వ్యాపించి శరీరం పూర్తిగా అంటుకొని కాలిపోయింది, వెంటనే అతన్ని అతని కుటుంబ సభ్యులు ఇంటి చుట్టుపక్కల వారు హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు, అతడు అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. అతని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన నమలికొండ నూతన్ (28) రెండు నెలల క్రితం తన అమ్మ ఊరెల్లగా ఇంట్లో వంట చేస్తూ కళ్ళు తిరిగి గ్యాస్ స్టవ్ పై పడిపోవడంతో శరీరం పూర్తిగా కాలిపోయింది, చావు బతుకుల మధ్య ఉన్న అతన్ని హుటా హుటిన ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు హాస్పి టల్‌కు తరలించగా 40% శరీరం కాలిపోయిందని డాక్టర్లు చెప్పారు, మెరుగైన వైద్యానికి హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్‌కు రెఫర్ చేశారు. అతన్ని అతని కుటుంబ సభ్యులు బంధు మిత్రులు హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స అందిస్తుండగా శనివారం చనిపోయాడు. మృతునికి తల్లి రాజవ్వ,తమ్ముడు నరేష్ ఉన్నారు. అంత్యక్రియలు చేయడానికి ఆ నిరుపేద కుటుంబం వద్ద చిల్లి గవ్వ కూడా లేకపోవడంతో గ్రామస్తులు కులస్తులు దాతలు కలిసి అతని అంత్యక్రియలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు ,రెక్కాడుతే గానీ డొక్కాడని ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు,

# గుండెపోటుతో మా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధుడు మృతి

**-కన్నీటి పర్యంతమైన మల్లు గారి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 08 :** గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో n గోగు వంజరి విట్టల్ (77) గుండెపోటుతో మృతి చెందాడు. గత నాలుగు సంవత్సరాల నుండి వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొంది వృద్ధాశ్రమంలో అందరితో కుటుంబ సభ్యుని వలె కలిసిమెలిసి ఉండిఅకస్మికంగా మృతి చెందడం పట్ల వృద్ధాశ్రమంలోని వృద్ధులు నిర్వాహకులు మల్లు గారి నర్సాగౌడ్ కన్నీటి పర్యంతమయ్యారు. ఇప్పటివరకు ఆశ్రమంలో ఆశ్రయం పొంది ఉన్న వారిలో 30మంది మరణించారని నిర్వాహకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు మల్లుగారి నర్సయ్య గౌడ్ తెలిపారు.

# ఘనంగా మహిళా దినోత్సవం

**-మహిళలకు శాలువలు కప్పి సత్కరించిన గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 08 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలలో మహిళ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ ఈవో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మహిళా సిబ్బందికి,ఏఎన్ఎంలకు,వివోలకు, ఆశా వర్కర్లకు కలిపి శాలువలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**రాజన్నపేటలో,,,,,,,,,,**

రాజన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో తాజా మాజీ సర్పంచ్ ముక్క శంకర్ ఆధ్వర్యంలో మహిళలకు శాలువాలకు పి ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించారు.

# మా అనాధా వృద్దాశ్రమంలో ఘనంగా మహిళా దినోత్సవం

**-అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 08 :** మహిళ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా అనాధ వృద్ధాశ్రమంలో ఉన్న మహిళలకు అంగన్వాడి టీచర్లు శుభాకాంక్షలు తెలుపుతూ మేమున్నాము అనే ధైర్యాన్ని కల్పించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన అంగన్వాడి టీచర్లు కలిసి శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ ఆశ్రమం లో ఉన్న మహిళలకు పండ్లు, బిస్కెట్స్, బ్రెడ్ ప్యాకెట్లు అందజేసి తోటి మహిళగా వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా అనాధ ఆశ్రమం వ్యవస్థాపకులు, మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా అంగన్వాడి టీచర్లు వృద్ధ ఆశ్రమం కు వచ్చి వారికి సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేసి సాటి మహిళలుగా మేమున్నాము అనే ధైర్యాన్ని కల్పిస్తున్న సోదరీమణులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గిటే మహేష్ బాబాసాహెబ్

**-2020 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అధికారి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 08 :** జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గిటే మహేష్ బాబాసాహెబ్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా నియమించబడిన గిటే మహేష్ బాబాసాహెబ్ గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అఖిల్ మహాజన్ నుండి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.అనంతరం ఎస్పీ గిటే మహేష్ బాబాసాహెబ్ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పావని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలియజేసారు.

# సునీల్ రావును చూసి ఊసరవెల్లి సిగ్గుపడుతుంది

**-బండిని ప్రసన్నం చేసుకోవడానికే మంత్రి పొన్నంపై విమర్శలు**
**-కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ విమర్శ**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 8 :** డిసిసి కార్యాలయం, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ రంగులు మార్చే ఊసర వెల్లి కంటే అద్వానంగా పార్టీలు మారిన మాజీ మేయర్ సునీల్ రావుకి మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి లేదని మండిపడ్డారు.మాజీ మేయర్ సునీల్ రావు బండి సంజయ్ భజన చేస్తూ ప్రసన్నం చేసుకోవడానికి మంత్రి పొన్నం మీద కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలు చేస్తున్నాడే తప్ప అంతకు మించి ఏమీ లేదని ఏద్దేవా చేశారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 19వేల పై చీలుకు ఓట్లు చెడిపోవడం వలన ఈరోజు బిజెపి అభ్యర్థి గెలిచాడే తప్ప అంతకుమించి ఏమీ లేదని ఎద్దేవా చేశారు.. గత అసెంబ్లీ ఎలక్షన్స్‌లో 119 నియోజక వర్గాలకు గాను కేవలం ఎనిమిది చోట్ల మాత్రమే బిజెపి అభ్యర్థులు గెలిచారు అది మర్చిపోయిన మాజీ మేయర్ సునీల్ రావు సంజయ్ ని ప్రసన్నం చేసుకోవడానికి ప్రగల్బాలు పలుకుతున్నాడే తప్ప అంతకుమించి ఏమీ లేదు మేయర్ గా పనిచేసిన కాలంలో కరీంనగర్ స్మార్ట్ సిటీలో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసుల నుండి బయటపడడానికి బండి సంజయ్ కాళ్లు పట్టుకొని బిజెపిలోకి పోయిన మాజీ మేయర్ సునీల్ రావు ఈరోజు కాంగ్రెస్ పార్టీ మీద విమర్శ నాస్త్రాలు చేస్తున్నాడు.. సొంత బిజెపి పార్టీలో ఉన్న కార్పొరేటర్లు మేయర్ సునీల్ రావును వ్యతిరేకిస్తున్న మాట నిజం కాదా చెప్పాలి.. కరీంనగర్ అభివృద్ధి ప్రదాత కేవలం పొన్నం ప్రభాకర్ గారని 2009 నుంచి 2014 వరకు పొన్నం ప్రభాకర్ గారు ఎంపీగా ఉన్నప్పుడే వరంగల్ నుండి జగిత్యాల వరకు ఫోర్ లైన్ల రహదారి నిర్మాణం చేపట్టిన మాట నిజం కాదా? బండి సంజయ్ రెండుసార్లు ఎంపీగా కేంద్ర మంత్రిగా ఏం చేశాడు ప్రజలకు తెలియ జేయాలని పులి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. సునీల్ రావు మాటలను చూసి కరీంనగర్ ప్రజానీకం నవ్వుతు న్నారే తప్ప అంతకుమించి ఏమీ లేదని పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లా బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, కరీంనగర్ ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ లింగంపల్లి బాబు, మాజీ కార్పొరేటర్ టేల భూమన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులువంగల విద్యాసాగర్, నాగుల సతీష్, కొలగాని అనిల్, బండి పెల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## యూట్యూబ్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ శరణ్య యాదవ్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 8 :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ యూట్యూబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైద్య వృత్తి తో పాటు, యూట్యూబ్ లో జానపద పాటలు, లఘు చిత్రాలలో నటిస్తూ, సేవ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్న రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన ప్రకృతి వైద్య నిపుణురాలు, క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య యాదవ్ ని రాష్ట్ర అధ్యక్షుడు మంద భాస్కర్ యాదవ్ మరియు జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ వైద్య వృత్తిని, జానపదకళల పట్ల ఆసక్తి కనబరుస్తూనే, అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మహిళామణులకు స్ఫూర్తిని నింపుతుందన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాముర్తి,కార్యదర్శి నీలి శ్రీకాంత్, కోశాధికారి సదానందం,బీజేపీ పట్టణ అధ్యక్షులు రాజగోపాల్ మరియు యూట్యూబ్ అసోసియేషన్ సభ్యులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వాణీ విద్యా నికేతన్ హైస్కూల్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**చురకలు ప్రతినిధి,వరంగల్ మార్చి 08 :** వరంగల్ ఎస్ ఆర్ ఆర్ తోటలో గల వాణీ విద్యా నికేతన్ హైస్కూల్ లో ప్రిన్సిపాల్ స్వరూప ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ స్వరూప మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో ఝాన్సి లక్ష్మి బాయి నిజాం రాజాకారుల ఉద్యమంలో చాకలి అయిలమ్మ కాకతీయులతో సమ్మక్క సారలమ్మ లు వీరోచితంగా పోరాడిన చరిత్ర మనందరికీ తెలిసిందే, తెలంగాణ ఉద్యమంలో మహిళలు వంటా వార్పు బతుకమ్మ లతో పోరాటం చేసి రాష్ట్రం సాధించుకున్నారనీ అన్నారు. మహిళలకు చట్ట సభలలో సరియైన గుర్తింపు రావడం లేదు దేశం లో 50 శాతం పైగా జనాభా కలిగిన ఉన్నాం మన జనాభా దామాషా ప్రకారం చట్ట సభలలో ప్రాతినిధ్యం కోసం పోరాడుదాం మన వాటా సాధించు కుందామ్ అని వాణీ విద్యా నికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ స్వరూప తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 32 వ డివిషన్ కార్పొరేట్ పల్లం పద్మ, 33 వ డివిజన్ కార్పొరేటర్ అరుణ, వాణీ విద్యా నికేతన్ ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**-కమాన్ పూర్ ఎస్సై రవళి**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 8 :** మహిళలు అని రంగాల్లో రాణించాలి అని కమాన్ పూర్ ఎస్సై రవళిఅన్నారు. ఈ మేరకు శనివారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమాన్ పూర్ ఎస్సై రవళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మహిళా కానిస్టేబుల్ శ్రీలత, జాహ్నవి ,సంగీతల,ను ఘనంగా సన్మానించారు. సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నేడు రాజకీయాల్లో రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఫౌండేషర్ మోటివేటర్ భాగ్యలక్ష్మి, తోపాటు వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, ఐకెపి, అంగన్వాడి,వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సభ్యులు అనవేనా లక్ష్మీరాజం, జబ్బర్ ఖాన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 8 :** కమాన్ పూర్ మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని గుండారం జూలపల్లి పెంచికలపేట్ రొంపిగుంట నాగారం పేరా పల్లి, గొల్లపల్లి సిద్ది పల్లె గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఆయా గ్రామపంచాయతీలో నిర్వహించారు. ఇందులో పారిశుధ్య కార్మికులను, అంగన్వాడి కార్యకర్తలను, ఆశా వర్కర్లను, ఐకేపీ మహిళలను, శాఖలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను శాలువాతో సత్కరించారు. ఆయా గ్రామాల్లోని గ్రామ కార్యదర్శిలు బచ్చల ప్రసాద్, రాజ్ కుమార్, అంబటి శంకర్, అమీనా భాను, జంజర్ల అమల, మొల్మూరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన మాజీ ఎంపీపీ

**చురకలు విలేఖరి ఇల్లందకుంట మార్చి 08 :** ఇల్లందకుంట మండల పరిధిలోని బుజునూర్ గ్రామం లో ఇటీవల సరిగొమ్ముల రాజయ్య గ్రామపంచాయతీ పుంపు ఆపరేటర్ వారి సతీమణి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం



కుటుంబాన్ని బీ ఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు పిలుపుమేరకు మాజీ ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్ పరామర్శించారు. మృతి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు అందించారు.వీరి వెంట పిఎసిఎస్ డైరెక్టర్ ఎగ్గడీ జగన్ మాజీ ఉప సర్పంచ్ మల్లయ్య ,సోమిడి చేరాలు సరిగొమ్ముల విజయ్ సరిగొమ్ముల నాగరాజు మాడుగుల హరీష్ సుమన్ రాజుకుమార్ సరిగొమ్ముల జప్పయ్య తిరుపతి రమేష్ తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కృషి



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 8 :** తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అన్నారు. శనివారం ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి వారిని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన ఆలయం తో పాటు అన్ని అనుబంధ ఆలయాల్లో పూజలు చేశారు. ఆలయ అర్చకులు శేష వస్త్రం కప్పి ఆశీర్వచనం అందించారు.పింగిలి శ్రీపాల్ రెడ్డి , దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడం జరిగిందని ఉపాధ్యాయ సమస్యలపై ముఖ్యమంత్రి ని కలవడం జరిగిందని ,త్వరలోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా మండల బాధ్యులు, ఉపాధ్యాయులు బోగ శివప్రసాద్, గజబింకార్ గోవర్ధన్, మ్యాన పవన్ కుమార్,దాసరి బీమయ్యా, దేహగమ్ గణేష్,పాలేపు వంశీ,ముజకీర్ పాషా తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఆమెకు పట్టం కట్టడంలో కాంగ్రెస్‌దే పైచేయి

**-జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 8 :** ఇంటికి దీపమైన ఇల్లాలు వెలుగుతోనే కుటుంబం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, అలాంటి ఇల్లాలును అన్ని రంగాల్లో ముందు ఉంచుతూ అన్నింటిలో పట్టం కడుతూ పై చేయిగా నిలపడంలో కాంగ్రెస్ పార్టీ ముందుందని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలకు ఆమె ఆత్మీయ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వాలంబానకు అవసరం అయిన అన్ని ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రతి పథకం మహిళల పేరుమీద ఉండేలా పథకాలకు రూపకల్పన చేస్తూ, అందులో మహిళలను భాగస్వాములను చేస్తూ సాధికారత వైపు అడుగులు వేసేలా ప్రయత్నం చేస్తుందని గుర్తు చేశారు. మహిళా సంఘాల సభ్యులకు రు. 2 లక్షల రుణ భీమా, ప్రమాద భీమా కింద రూ. 10 లక్షలు అందించెందుకు కృషి చేస్తుందన్నారు. గ్రామీణ పేదరిక నిర్ములన సంస్థ ద్వారా 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు పథకం రూపొందించి 17 రకాల వ్యాపారాలకు సహాయం అందించి వ్యాపారవేత్తలుగా తీర్చిదిదేందుకు అడుగులు వేసిందని, అలాగే మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటుకు అవకాశం కల్పించిందన్నారు. రానున్న అయిదేళ్లలో లక్ష కోట్ల రుణాలు మహిళలకు అందించడంతో పాటు, వడ్డీ ప్రభుత్వం భరించేలా పథకం ప్రారంభం కానుందన్నారు. వీటితో పాటుగా 150 అద్దె బస్సులను ఆర్టీసీకి మహిళా సంఘాలా తరుపున అప్పగించిదని మరో 450 బస్సులు మహిళా సంఘాలకు అప్పగించేలా ప్రభుత్వం నేడు పథకం ప్రారంభం చేయనుందన్నారు. 22 జిల్లాల్లో మహిళా సమైక్య భవనాలకు రూ. 5 కోట్ల నిర్మాణం వ్యయంతో రూ. 110 కోట్లు విడుదల చేసిందని, నేడు జగిత్యాల మహిళా సమైక్య భావనం కు విప్ లక్ష్మణ్ కుమార్ అన్న చేతుల మీదుగా భూమి పూజ చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. స్కూల్ యూనిఫామ్ లు సైతం స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో కుట్టుటకు ప్రోత్సాహం ఇచ్చి, చరిత్రలో తొలిసారి బడులు ప్రారంభం అయిన రోజే యూనిఫామ్ లు పిల్లలకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా సంఘుల బృందలకు రూ. 80 కోట్ల లబ్ది చేకూరిందని తెలిపారు. శిల్పా రామం లో రూ. 9 కోట్లతో ఇందిరా మహిళా శక్తి బజార్ లను ఏర్పాటు చేయడంతో పాటు, టూరిస్ట్ ప్లేస్ లలో 100 మహిళా క్యాంటిన్ లను ఏర్పాటు చేసిందన్నారు. వీటితో పాటు ఉచిత బస్సు ప్రయాణం, ఉపాధి హామీ కూలీలకు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లకు ఇటుకల తయారీకి మహిళా సంఘాలకు యూనిట్లు ఇలాంటి అనేక మహిళా సంక్షేమ, ప్రోత్సాహ కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తుండన్నారు. ప్రజాప్రభుత్వం లో ఆర్థిక స్వలంభన దిశగా మహిళలు అడుగులు వేసేలా కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం కు, సీఎం రేవంత్ రెడ్డి కి మహిళల పక్షాన, మహిళా కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జగిత్యాల జిల్లాలో వాటిని మహిళా లోకానికి అందించడం లో కీలక పాత్ర పోషించే పెద్దన్న విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, విప్ అది శ్రీనివాస్ తో పాటు జిల్లాపై మక్కువ చూపుతూ ప్రోత్సాహం, తోడ్పాటు అందించే మంత్రి శ్రీధర్ బాబుకు జిల్లా మహిళా కాంగ్రెస్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, నాగలక్ష్మి, సరిత, గోపిక, లావణ్య, మమత, జక్కు పద్మ , సంతోషీ, అరుణ, లత, రజిత, పద్మ, స్వప్న, రూప తదితరులు పార్గొన్నారు.

# అమ్మతనం నుంచి ....అంతరిక్షం వరకు..



**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 8 :** మగవారిక్టె పరిమితమనుకున్న సైన్యంలోనూ మహిళలు చేరి రక్షణ వృత్తిలోనూ రాణిస్తూ  అమ్మతనం నుంచి ..అంతరిక్షం వరకు మహిళలు ఎదుగుతున్నారని మండల పంచాయతీ అధికారి సుష్మ పేర్కొన్నారు. శనివారం రాయికల్ పట్టణంలోని ప్రగతి, వివేకవర్ధిని, విస్డం,గ్రీన్ వుడ్,విశ్వశాంతి స్కూళ్లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు లేని రంగం లేదని అన్ని చోట్ల మహిళల భాగస్వామ్యం తప్పనిసరి అయిందన్నారు.ఒకప్పుడు ఇంటికే పరిమితమైన మహిళలు మగవారిక్టె పరిమితమనుకున్న సైన్యంలోనూ మహిళలు చేరి రక్షణ వృత్తిలోనూ రాణిస్తున్నారన్నారు.తమ ప్రతిభా పాటవాలతో ప్రపంచాన్ని జయిస్తున్నారని అమ్మతనం నుంచి అంతరిక్షం వరకు వారి పాత్ర లేని వ్యవస్థే లేదన్నారు. గ్రేగోరియన్ క్యాలెండర్ ప్రకారం మార్చి 8వ తేదీన ఫిబ్రవరి 19 17 లో రష్యాలో జరిగిన చారిత్రాత్మక మహిళా సమ్మె జ్ఞాపకార్థం ఐక్యరాజ్యసమితి 1975లో మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా ప్రకటించిందన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు మహిళల హక్కుల కోసం చేసిన కృషిని వివరించారు. వంద మాటలు చెప్పడం కంటే ఒక మంచి పని చేయడం మేలని వీరేశలింగం చెప్పిన మాటలును గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి జాదవ్ అశ్విని, ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ బాలే జయశ్రీ శేఖర్, విజ్డం స్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి నివేదిత రాజు రెడ్డి, విశ్వశాంతి కరస్పాండెంట్ మచ్చ లలిత గంగాధర్,పాఠశాల కరస్పాండెంట్లు కైరం సత్యం, మహేష్, కుందారపు శ్రీనివాస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పలు వార్డులలో పర్యటించిన కమిషనర్



**చురకలు విలేకరి, కోరుట్ల, మార్చి 8 :** కోరుట్ల పట్టణంలోని పలు వార్డులను శనివారం కమిషనర్ రామకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ఆస్తి పన్ను 100 శాతం 31 మార్చి 2025 లోపు పూర్తి కావాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బిల్ కలెక్టర్లకు, వార్డ్ ఆఫీసర్లకు శనివారం పలు సూచనలు ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ కోరుట్ల పట్టణంలోని పలు వార్డులో పర్యటించి ఆస్తి పన్ను కట్టని వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వి. రామకృష్ణ మాట్లాడుతూ సకాలంలో ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్సు, ఎల్ ఆర్ ఎస్ పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలను కోరారు.

## మున్సిపల్‌లో మహిళా దినోత్సవం



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 8 :** ధర్మపురి పురపాలక కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా వార్డు ఆఫీసర్స్, మహిళా ఉద్యోగులను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి శాలువ లు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బాలే గంగాధర్ , సానిటరీ ఇన్స్పెక్టర్ చిట్యాల గంగాధర్ , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు




**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 8 :** ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం 41 మందికి రేకుర్తి కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు చేశారు.2016లో ధర్మపురి లైన్స్ క్లబ్ స్థాపించిన నాటి నుండి ఇప్పటి వరకు పదిసార్లు కంటి పరీక్షలు నిర్వహించి రేకుర్తి ఆసుపత్రిలో జిల్లా లైన్స్ క్లబ్ సహకారంతో ఇప్పటివరకు ధర్మపురి ప్రాంతానికి చెందిన 800 మంది బీదవారికి కంటి ఆపరేషన్లు పూర్తి చేసినట్లు తెలిపారు. గురువారం రోజున ధర్మపురి బ్రాహ్మణ సంఘంలో దాదాపు 200 మంది వరకు కంటి పరీక్షలు చేయగా వారిలో 78 మంది కి ఆపరేషన్ అవసరమని రేకుర్తి వైద్యులు నిర్ధారించగా 51 మందిని రేకుర్తి ఆస్పత్రికి తరలించగా వారిలో 41 మందికి ఆపరేషన్లు పూర్తీ చేశారు. మిగతా పదిమందికి షుగర్ బీపీ వల్ల ఆపరేషన్ చేయలేదని షుగర్ బీపీ తగ్గిన తర్వాత మళ్లీ వారిని రేగుర్తి హాస్పిటల్ కి తీసుకెళ్లి శాస్త్ర చికిత్స లు చేస్తామని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు.పట్టణ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాపర్తి నర్సయ్య, జక్కు రవీందర్, డాక్టర్ ఇందరపు రామకృష్ణ,మామిడాల రవీందర్, సాయిని సత్తయ్య,రంగ హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# విలేకరిగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

**-వివరాలు వెల్లడించిన మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 8 :** విలేకరిగా చలామణి అవుతూ అమాయకుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, ప్రభుత్వ అధికారులపై నిరాధారణ ఆరోపణలు చేస్తున్న గట్టేపల్లి రాజశేఖర్ అనే వ్యక్తిని మెట్ పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి నిందితుని వివరాలను వెల్లడించారు. రాజశేఖర్ అనే వ్యక్తి గత కొంతకాలంగా విలేకరిగా చెప్పుకుంటూ ఆర్ ఆర్ న్యూస్ పేరిట యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడని తెలిపారు. ఇతర ఆదాయ మార్గాలు లేకపోవడంతో విలేకరి ముసుగులో అమాయక ప్రజలు, వ్యాపారులు, ప్రభుత్వ అధికారులను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నాడన్నారని వెల్లడించారు.వివిధ సమస్యలతో ఉన్న అమాయక ప్రజలను గుర్తించి, తాను విలేకరినని, పోలీసులతో పరిచయాలు ఉన్నాయని నమ్మించి, వారి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి డబ్బులు వసూలు చేసేవాడన్నారు. గతంలో ఇలా రెండు మూడుసార్లు మెట్‌పల్లి సీఐ వద్దకు కొందరిని తీసుకెళ్లి పైరవీ చేసి డబ్బులు సంపాదించాలని ప్రయత్నించాడన్నారు. అయితే సీఐ పైరవీలకు అవకాశం ఇవ్వకుండా బాధితులతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించా రన్నారు. దీంతో రాజశేఖర్ సీఐపై కోపం పెంచుకుని, వారి ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నించాడన్నారు. ఈ క్రమంలో, ఫిబ్రవరి 12, 2025న రాజేశ్వర్ రావుపేటలో అక్రమ మొరం రవాణాను అడ్డుకోవడానికి వెళ్లిన ఇరిగేషన్ సబ్-డివిజన్ డీఈఈ లక్కంపల్లి అరుణోదయ్ కుమార్‌ను కొందరు వ్యక్తులు అడ్డుకుని, బ్లాక్ మెయిల్ చేసి రూ. 1,50,000 వసూలు చేసినట్లు రాజశేఖర్ తెలుసుకున్నాడు. దీంతో రాజశేఖర్ కూడా అరుణోదయ్ కుమార్‌ను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేయాలని పథకం వేశాడన్నారు. మార్చి 5, 2025న ఎస్ఆర్ఎస్పీ క్యాంపులో అరుణోదయ్ కుమార్ ఉండగా, రాజశేఖర్ అతన్ని బెదిరించి రూ. 1,00,000 డిమాండ్ చేశాడన్నారు. లేకపోతే తన న్యూస్‌లో తప్పుడు కథనాలు ప్రచురిస్తానని, చంపేస్తానని బెదిరించాడన్నారు. భయపడిన అరుణోదయ్ కుమార్ తన వద్ద ఉన్న రూ. 5,000 రాజశేఖర్‌కు ఇచ్చి, మిగతా డబ్బులు తర్వాత ఇస్తానని చెప్పాడన్నారు.ఆ తర్వాత, రాజశేఖర్ ఈ విషయాన్ని అడ్డుపెట్టుకుని మెట్‌పల్లి సీఐ, పోలీసుల ప్రతిష్టను దెబ్బతీయాలని భావించి, సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేశాడన్నారు.ఆర్ ఆర్ న్యూస్ తెలంగాణ అనే వాట్సాప్ గ్రూపులో ఓ రౌడీ షీటర్ ఇరిగేషన్ అధికారి నుండి అక్షరాల 1,50,000 తీసుకున్న రౌడీ షీటర్ స్థానిక సిఐ కి ఫిర్యాదు చేసినా పట్టించుకోని సిఐ. ఆర్ఆర్ న్యూస్ తెలంగాణకు ఆశ్రయించిన ఇరిగేషన్ అధికారి. సి.ఐ. అని.. ఎవరికి అమ్ముడు పోయారు..? అనే తప్పుడు కథనాన్ని ప్రచురించా డన్నారు. ఈ వార్తను చూపి అరుణోదయ్ కుమార్‌ను మళ్లీ బ్లాక్ మెయిల్ చేసి మిగతా డబ్బులు డిమాండ్ చేశాడన్నారు. ఇట్టి విషయం అయి అరుణోదయ్ కుమార్,డి ఈ ఈ ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు రాజశేఖర్‌పై పి. కిరణ్ కుమార్, ఎస్ఐ కేసు నమోదు చేసి శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏ.నిరంజన్ రెడ్డి తెలిపారు.

# వేసవి కార్యాచరణ పనులు వేగవంతం

**-ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సాలియా నాయక్**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 8 :** జిల్లాలో వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన విద్యుత్ పనులు వేగవంతం చేశామని ఏప్రిల్ నెలాఖరు వరకు వివిధ మండలాల్లో, పట్టణాల్లో నిర్దేశించుకున్న పనులు పూర్తిచేసి లక్ష్యాలు సాధిస్తామని జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సాలియా నాయక్ అన్నారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి రూరల్ సెక్షన్ పరిధిలో ఆత్మకూరు, మెట్ల చిట్టాపూర్ సబ్ స్టేషన్లలో అదనపు వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ లను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 1000 మంది రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయగలమని పేర్కొన్నారు. గతంలో ఒకే బ్రేకప్ పై రెండు లేక అంతకంటే ఎక్కువ ఫీడర్లు ఉండడం వలన విద్యుత్ సరఫరా లో తీవ్ర అంతరాయాలు జరిగేవని, ప్రస్తుతం అన్ని సబ్ స్టేషన్లలో ప్రతి ఫీడర్ కు ఒక ప్రత్యేక బ్రేకర్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రైతులు తమ పంప్ సెట్ లకు విధిగా కెపాసిటర్లు బిగించుకోవాలని డీఈ గంగారం సూచించారు. వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా, వెల్లుల్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఒకే రోజు మూడు 100కెవిఎ ట్రాన్స్ఫార్మర్లు ప్రారంభించి, గ్రామంలో లోఓల్టేజ్, ఓవర్ లోడ్ సమస్యలను పరిష్కరించగా గ్రామస్తులు విద్యుత్ అధికారులను సన్మానించారు.డీఈలు గంగారాం, రవీందర్, ఏడీఈ దురిశెట్టి మనోహర్, ఏఈ అజయ్, సిబ్బంది, వీడీసీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# మానేరులో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**-యుకేజీ విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేసిన చైర్మన్ అనంతరెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 8 :** కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల ఆద్వర్యంలో శనివారం పద్మనగర్‌లోని ఇందిరా గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రీప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యాసంస్థలలోని మానేరు సీబీఎస్ఈ, హగ్స్ అండ్ హర్ట్స్ ఇంటర్నేషనల్ కిడ్స్ ప్లే స్కూల్, మానేరు స్మార్ట్ కిడ్స్, సాయి మానేరు కిడ్స్ ప్లే స్కూల్‌లోని యూకేజీ విద్యార్థులను పై తరగతికి ప్రమోట్ చేస్తూ కాన్వకేషన్ పట్టాలను అందించారు. అంతకుముందు ఈ వేడుకలను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి, ప్రముఖ పిల్లల వైద్యులు వేణు కుమార్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశలోనే అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండే విధంగా మానేరు విద్యాసంస్థలలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు డిగ్రీ, ఆ పై స్థాయిలో చేసుకొనే కార్యక్రమాన్ని యూకేజీ దశలోనే విద్యార్థులకు చేస్తున్నట్లు తెలిపారు. మానేరు విద్యాసంస్థలలో ఉన్నత ప్రమాణాలతో విద్యాబ్యాసం జరుగుతుందన్నారు. పిల్లల వైద్యులు వేణు కుమార్ పిల్లలకు ఆరోగ్య సూత్రాలను వివరించారు. అనంతరం 2024%-%25 సంవత్సరానికి గాను నిర్వహించిన క్రీడా పోటిల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు వారు బహుమతులను ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో విద్యాసంస్థల ప్రిన్సిపల్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతి ప్రదర్శనలు, నాటికలు, ఫ్యాషన్ షో, తదితర కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీత రెడ్డి కేకును కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# కళ్యాణ వేదిక మార్పుపై పునరాలోచించాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 8 :** ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో నిర్వహించే కళ్యాణ వేదిక మార్పు పై పునరాలోచిం చాలని భారాస నాయకులు, ఆలయ మాజీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం స్వామి వారి కళ్యాణ వేదిక మార్పు పై ఆలయ సూపరెండేంట్ ధ్యావల్ల కిరణ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి కళ్యాణ వేదిక మార్పు చేస్తున్నారని పలు సామాజిక మాధ్యమాలలో చూశామని, హడావిడిగా కళ్యాణ వేదిక మార్పు చేస్తే ఊరికి అరిష్టమన్నారు. కల్యాణ వేదికను హడావిడిగా మార్చకుండా సమయం తీసుకొని పట్టణ పుర ప్రముఖుల మరియు అన్ని కుల సంఘాల అభిప్రాయాలను సేకరించి కళ్యాణ వేదిక మార్చాలని ఆయన తెలిపారు. కల్యాణం నిర్వహించనున్న స్థలం పూర్తి డంపింగ్ యార్డ్ స్థలమని, కనీసం ఆ స్థలంలో తట్టడు మట్టి కూడా తీయకుండా కళ్యాణ నిర్వహించడం సరికాదని దేవుని కార్యక్రమాలు నిర్వహించాలంటే ఆ స్థలంలో మట్టిని తీసి భూమి పూజలు జరిపి విత్తనాలు జల్లి ఆవులను ఏర్పాటు చేసి పవిత్రంగా మారిన తర్వాత కళ్యాణ నిర్వహిస్తారని, అట్లాంటిది ఏం లేకుండా కేవలం పూజలు నిర్వహించడం మంచిది కాదన్నారు. హడావిడిగా కాకుండా ప్రజల మరియు గ్రామస్తుల అభిప్రాయాలను లెక్క తీసుకొని వేదిక మార్పుపై పునరాలోచించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, నాయకులు సంఘ శేఖర్,అయ్యోరి వేణుగోపాల్ ,స్తంభంకాడి మహేష్, జెట్టి రాజన్న, అనంతుల లక్ష్మణ్, వేముల నరేష్, బండారి రంజిత్ కాసెట్టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం..



**చురకలు విలేకరి, మల్లాపూర్ , మార్చి 8 :** మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామ శివారులో తప్పిన పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ మండల కేంద్రం నుంచి మెట్ పల్లి వెళ్తున్న కోరుట్లకు చెందిన యువకుడు అతి వేగంగా కారు నడపడంతో సిరిపూర్ గ్రామ శివారులో ప్రమాదవశాత్తు ఆదుపుతప్పి పల్టీకొట్టింది పక్కన ఇటుకలుండడంతో పెను ప్రమాదం తప్పినట్లు స్థానికులు తెలిపారు. కాగా కారు నడుపుతున్న స్వల్ప గాయాలయ్యాయి.

## గౌతమ్ మోడల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 8 :** జగిత్యాల పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్లో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకే గ్రాడ్యుయేషన్ డే ను ప్రతి ఏడాది నిర్వహిస్తామని, విద్యార్థులను ప్రతిభవంతులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ ఇంచార్జి సృజన, హైస్కూల్ ఇంచార్జి హేమలత, ప్రైమరీ ఇంచార్జి గీతాంజలి,ఐసి బ్యాచ్ ఇంచార్జి రఫీక్, విద్యార్థులు పాల్గొన్నారు.